# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఫిబ్రవరి 26 బుధవారం 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 216

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## సంక్రాంతి నుంచి మహాశివరాత్రి దాకా.. రెప్పవేయని త్రివేణీసంగమం

మహాకుంభ్ నగర్: సూర్యోదయంతో మొదలై సూర్యాస్తమయం వరకు.. మళ్లీ అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము దాకా నెలన్నర రోజులుగా ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీసంగమంలో నిరంతరాయంగా భక్తుల పుణ్యస్నానాలు కొనసాగాయి. సంక్రాంతి నేపథ్యంలో పుష్య పూర్ణిమ నాడైన జనవరి 13న మొదలైన కుంభమేళా ఫిబ్రవరి 26న మహాశివరాత్రితో ముగియనుంది. ఈ నెలన్నర రోజులపాటు గంగానదీ తీరంలో పగలు, రేయికి నడుమ విభజన రేఖ చెరిగిపోయింది. ఇప్పటివరకు రికార్డుస్థాయిలో కోట్లాదిమంది భక్తులు త్రివేణీసంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. దాదాపు 15 వేలమంది కార్మికులు పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొనడంపై గిన్నిస్ రికార్డు తుది నివేదిక మూడు రోజుల్లో వెలువడనున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

మహాశివరాత్రి వేళ చివరి అమృతస్నానం ముగిశాక కుంభమేళా భక్తులు క్షేమంగా

తిరుగుపయనం అయ్యేలా ప్రయాగ్‌రాజ్ నుంచి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు

బుధవారం 350 రైళ్లను నడపనున్నట్లు రైల్వేశాఖ తెలిపింది.



## గల్లంతైన వారి రక్షణకు చర్యలు

నల్లగొండ:ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా స్పష్టత లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తున్నాయి.. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొ?న్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు.




# కొత్త కొలువులే లక్ష్యం

"దావోస్‌లో జనవరిలో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. వీటితో వేర్వేరు రంగాల్లో దాదాపు 50 వేల ఉద్యోగాలు రానున్నాయి.

**ఇందుకు పటిష్ఠ కార్యాచరణ అమలు**

**జీవ వైద్య రంగానికి అత్యుత్తమ చిరునామా హైదరాబాద్**

**ఆవిష్కరణలు, ఉత్పత్తి, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి**

**'బయో ఏషియా-2025' సదస్సు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: "దావోస్‌లో జనవరిలో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. వీటితో వేర్వేరు రంగాల్లో దాదాపు 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది జీవ వైద్య (లైఫ్ సైన్సెస్) రంగంలో రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. దాదాపు 150కి పైగా ప్రాజెక్టుల్లో ఇవి విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నాం. రానున్న రోజుల్లో ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో పటిష్ఠ కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నాం. తెలంగాణలో అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో మంగళవారం 'బయో ఏషియా-2025' సదస్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సదస్సుకు దాదాపు 50 దేశాలకు చెందిన మూడు వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు. సదస్సు ప్రాంగణంలో ప్రత్యేకంగా ఇన్నోవేషన్ జోన్ ఏర్పాటు చేశారు. ఇందులో ఎంపిక చేసిన 80 స్టార్టప్‌లను ప్రదర్శించేందుకు అవకాశం కల్పించారు. ఈసారి బయో ఏషియా సదస్సుకు 'మార్పు సాధిద్దాం.. ఆరోగ్య సంరక్షణలో హద్దులు చెరిపేద్దాం' అనే ప్రధాన ఇతివృత్తాన్ని ఎంచుకున్నారు. కార్యక్రమం ఆరంభంలో ప్రముఖ క్యాన్సర్ పరిశోధకుడు, జీనోమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌కు ప్రతిష్ఠాత్మక 'జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్' అవార్డును రేవంత్‌రెడ్డి అందజేశారు. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాల్లో ఒకటిగా..

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "హైదరాబాద్‌ను ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిన ఘనత 'బయో ఏషియా'దే. హెల్త్‌కేర్ రంగం భవిష్యత్తును నిర్దేశించటంతో పాటు ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా ఈ సదస్సు దేశ విదేశాలను ఆకర్షిస్తోంది. రాబోయే 10 ఏళ్లలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతో పాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. కోర్ సిటీ వెలుపల అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) నుంచి రీజనల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) వరకు ఉత్పత్తి కేంద్రంగా అభివృద్ధి చేస్తాం.



హర హర మహాదేవ దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.




## బీఆర్ఎస్ లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

ఎన్ని కుట్రలు చేసినా జనం గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే

హామీల పేరుతో గద్దెనెక్కి.. మాటమార్చిన రేవంత్

కాంగ్రెస్ అంటేనే కరువు : మాజీ మంత్రి కేటీఆర్

# ఆప్ మద్యం విధానంతో 2వేల కోట్లు నష్టం

**ఢిల్లీ అసెంబ్లీలో కాగ్ నివేదిక ప్రవేశ పెట్టిన ప్రభుత్వం**

**అసెంబ్లీ సమావేశాల్లో గందరగోళం...ఆప్ సభ్యుల సస్పెన్షన్**

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో గత ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానంపై కాగ్ రూపొందించిన నివేదిక అంశం ఎన్నికల ముందు పెనుదుమారం రేపింది. ఈ నివేదికను తాజాగా భాజపా సర్కారు అసెంబ్లీలో ప్రవేశపెట్టి అందులోని అంశాలను బయటపెట్టింది. 2021-22లో తీసుకొచ్చిన మద్యం విధానం కారణంగా దిల్లీ ప్రభుత్వానికి రూ.2000 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కాగ్ తేల్చింది. నిపుణుల అభిప్రాయాలు తీసుకోకపోవడం, ఫిర్యాదులు వచ్చినా బిడ్డింగును అనుమతించడం, ఉల్లంఘనలకు జరిమానా వేయకపోవడం, విధానాల రూపకల్పనలో పారదర్శకత లేకపోవడం వంటివి చోటుచేసుకున్నాయని కాగ్ దర్యాప్తులో తేలింది. కొత్త మద్యం విధానం కారణంగా అప్పటి ప్రభుత్వం రూ.941.53 కోట్ల ఆదాయం కోల్పోయిందని నివేదికలో పేర్కొంది. ఇక, లైసెన్సు ఫీజుల కింద మరో రూ.890.15 కోట్లు నష్టపోయినట్లు తెలిపింది. లైసెన్సుదారులకు మినహాయింపుల రూపంలో మరో రూ.144

కోట్లు కోల్పోయినట్లు వెల్లడించింది. ఈ నూతన మద్యం విధానాన్ని అప్పటి కేజ్రీవాల్ సర్కారు తీసుకొచ్చింది. దీనిపై విమర్శలు రావడంతో కొన్ని నెలలకే దాన్ని వెనక్కి తీసుకుంది. అనంతరం ఈ వ్యవహారంపై ఈడీ, సీబీఐ కేసులు



నమోదయ్యాయి. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మరో సీనియర్ నేత మనీశ్ సిసోదియా జైలుకెళ్లి బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. మరోవైపు, మంగళవారం సభా కార్యకలాపాల నుంచి ఆప్ ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. సీఎం కార్యాలయం నుంచి బీఆర్ అంబేద్కర్, భగత్‌సింగ్‌ల ఫొటోలు తొలగించారంటూ ప్రతిపక్ష ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఉదయం సభ ప్రారంభం కాగానే లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతుండగా.. ఆప్ నేతలు నిరసనలు చేపట్టారు. దీంతో స్పీకర్ విజేందర్ గుప్తా వారిని సభ నుంచి సస్పెండ్ చేశారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేత ఆతిశీ సహా 12 మంది విపక్ష ఎమ్మెల్యేలను ఒకరోజంతా అసెంబ్లీకి రాకుండా సస్పెండ్ చేస్తున్నట్లు సభాపతి వెల్లడించారు.




## మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలమాట ఏమైంది..?

చెప్పుకోవటానికి ఒక్కటైనా ఉందా..?

మతం పేరు లేకుండా బండి ఒక్కమాట మాట్లాడలేదు : సీతక్క




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడితే రాజీనామా చేస్తారా

ఈ ఎన్నికలను రెఫరెండంగా తీసుకుంటారా

సిఎం రేవంత్‌రు ఎంపి రఘునందన్ రావు సవాల్

## తెలంగాణకు ఎక్కడ అడ్డుపడ్డానో రుజువు చేయగలవా

సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్:** రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చిచెప్పారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది.. ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా విమర్శలు చేయడం వల్లనే తాను గట్టిగా సమాధానం ఇవ్వాల్సి వస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. దేశం మీద భక్తితో, జెండా మీద గౌరవంతో బీజేపీలో మాములు కార్యకర్తగా వచ్చి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. కేంద్రమంత్రి హోదాలో ఉన్న తనను పట్టుకొని తెలంగాణకు అడ్డుపడ్డ వ్యక్తి అంటూ మాట్లాడటం రేవంత్ దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్నారు.







## ఎండాకాలం రాకముందే నీటికష్టాలు

కాంగ్రెస్ పాలనలో గడ్డుకాలం తప్పదు : హరీశ్‌రావు

# రైతు పొలంలో నోట్ల కట్టాలు..?

**నల్లగొండ:** రోజుమాదిరిగానే పొలంలోకి వెళ్లిన రైతు ఒక్కసారిగా అక్కడ నోట్ల కట్టలు ప్రత్యక్షమవ్వటంతో ఒక్కసారి షాక్‌కు గురయ్యాడు. ఇన్నీ రోజులు పడ్డ కష్టాలు ఈ డబ్బులతో తీరిపోతాయని ఆశపడ్డాడు.. కానీ చివరకు అవి అసలు నోట్లు కాదు.. నకిలీ నోట్లని తేలడంలో ఆ రైతు ఆశలు కాస్త ఆవిరయ్యాయి. ఈ ఘటన నల్గొండ జిల్లా దామరచర్ల మండలం పొత్తలపాలెం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఓ రైతు మంగళవారం ఉదయం తన పంట పొలానికి బయల్దేరాడు. నార్కట్‌పల్లి-అద్దంకి రోడ్డు వెంట తన దాయాది పొలంలోసుమారు 40 వరకు రూ.500 నోట్ల కట్టలు పేర్చి ఉన్న సంచిని గుర్తించాడు. అందులో ఉన్న డబ్బును మరో రైతుతో కలిసి పరిశీలించి చూడగా.. అవి నకిలీ నోట్లను తేలింది. విషయం పోలీసుల వరకూ వెళ్లడంతో మిర్యాలగూడ గ్రామీణ సీఐ ఘటనా స్థలానికి చేరుకున్నాడు. పొలంలోని రూ. 500 నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫేక్ కరెన్సీపై 'చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' అని ముద్రించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అవన్నీ ఫేక్ కరెన్సీ అని పోలీసులు వెల్లడించారు. అసలు ఈ నోట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. విచారణ తర్వాత వాటిని అక్కడ ఎవరు పడేశారు? ఎందుకు వినియోగిస్తున్నారనే విషయాలు తెలుతాయని పోలీసులు తెలిపారు.






## ఎన్నోఏళ్ల కల నెరవేరబోతున్న వేళ.

మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు

లక్ష కార్డులు పంపిణీ చేయనున్న అధికారులు

# వైసిపి పాలనలో సంక్షోభంలో ఆంధ్రప్రదేశ్

**అమరావతి:** వైసీపీ పాలనలో ఏపీ సంక్షోభంలో కూరుకుపోయిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీ అసెంబ్లీలో వైసీపీ సభ్యుల తీరు చూస్తే పాలసీ టెర్రరిజం గుర్తుకు వచ్చిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. గవర్నర్ ప్రసంగం జరిగేటప్పుడు డిగ్నిటీని మెయింటెయిన్ చేయాలని రూల్ బుక్‌లో కూడా రాసి ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు. అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగానికి జనసేన పార్టీ తరపున, వ్యక్తిగతంగా తన తరపున ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఇలాంటి సెషన్‌లు ఎప్పుడూ చూడలేదు... గొడవ ఎలా ఉంటుందో ఇప్పుడు చూడటమేనని పవన్ కల్యాణ్ అన్నారు. గతంలో గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహన్ ఉన్నప్పుడు తెలంగాణ అంశంలో ఇలాంటి గొడవ చూశానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అసలు అసెంబ్లీలో ఇలా ప్రవర్తించవచ్చా అని తనకు అనిపిస్తోందని

అన్నారు. వైసిపి సభ్యులే ఈ రూల్‌ను బ్రేక్ చేస్తే ప్రజలకు ఏం చెబుతామని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. అసెంబ్లీలో గొడవలు జరిగితే కేసులు ఎందుకు పెట్టరని మంత్రి మనోహర్‌ను అడిగానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఇక్కడ సభ్యులపై కేసులు పెట్టడం లేదంటే అన్ని విషయాలు మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చారనే కదా అని పవన్ కల్యాణ్ చెప్పారు. నిన్న వైసీపీ సభ్యులు గవర్నర్‌పై చేసిన గొడవ మంచిది కాదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్‌గా ఆయన ఉన్నప్పుడు ధైర్యం చేయగలరా, కళ్లల్లో చూడగలరా అని పవన్ కల్యాణ్ నిలదీశారు. నిన్న మీడియా ప్రతినిధులు తనను అడిగారు... వైసీపీ అనేది గొడవలకు పర్యాయపదమని విమర్శించారు. నిన్న అసెంబ్లీలో గొడవ జరిగిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇన్నేళ్లు వైసీపీ నేతలను తట్టుకొని నిలబడటం చూస్తే ఆయనకు హ్యాట్సాప్ చెప్పాలని పవన్ కల్యాణ్ అన్నారు. నిన్న వారి గొడవ చూస్తే ఎప్పుడైతే పేపర్లు విసిరేసి అక్కడికి వచ్చారో వివేకానంద రెడ్డి హత్య గుర్తుకువచ్చింది, ప్రజావేదిక, 200 ఆలయాల కూల్చివేతలు గుర్తుకువచ్చాయి, డాక్టర్ సుధాకర్ చనిపోవడం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు గుర్తుకువచ్చాయని పవన్ కల్యాణ్ చెప్పారు.



పత్రికాధిపతులపై దాడులు, టీడీపీ నేతలపై జరిగిన దాడులు, 53రోజులు చంద్రబాబును జైల్లో పెట్టిన విధానం గుర్తుకు వచ్చింది, అమరావతి రైతులను పెట్టిన హింస గుర్తుకువచ్చిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోయినా ఆయన ప్రసంగించినందుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాటినుంచి వైసీపీ సభ్యులను ఇబ్బంది పెట్టవద్దని సీఎం చంద్రబాబు చెప్పారని.. అయినా వైసీపీ సభ్యుల వ్యవహారశైలి మారలేదని పవన్ కల్యాణ్ అన్నారు. నిన్న సభలో నుంచి వైసీపీ సభ్యులు బయటకు వెళ్లిపోవడంలో తమ తప్పులేకపోయినా గవర్నర్‌కు ప్రభుత్వం తరపున క్షమాపణలు చెప్పామని అన్నారు. గత జగన్ ప్రభుత్వం మూడు ముక్కలు ఆడటంతో పెట్టుబడులు రాక ఏపీ ఆర్థిక పరిస్థితి క్షీణించిందని వాపోయారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు ఈ సవాళ్లను ఎదుర్కొని ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతున్నారని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. గత కొంత కాలంగా రాష్ట్రం ఆర్థిక సుస్థిరత కోల్పోయినా సీఎం చంద్రబాబు దారిలో పెడుతున్నారని చెప్పారు. పంచాయితీరాజ్‌లో అవినీతికి తావు లేకుండా ఉద్యోగుల బదిలీలు చేశామని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. గ్రామ సభలు రికార్డు స్థాయిలో ప్లలె పండుగ రూపంలో నిర్వహించామని పవన్ కల్యాణ్ తెలిపారు. రూ. 4500 కోట్ల వ్యయంతో 30వేల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని అన్నారు. ఆరునెలల్లో 4300 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 22500 గోకులాలను నిర్మించామని తెలిపారు. 268 మినిగోకులాలను మాత్రమే వైసీపీ ఐదేళ్లలో ఏర్పాటు చేసిందన్నారు. విజన్ 2047కు అనుగుణంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు జలజీవన్ మిషన్‌ను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. వీసీల నియామకాన్ని మెరిటోరియస్ ఓరియంటెడ్‌గా మంత్రి నారా లోకేష్ నియమించారని.. దానికి ఆయనను అభినందిస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'ఏపీలో అటవీ విస్తీర్ణం 50శాతానికి పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. కొన్ని దేవాలయాలు అటవీ ప్రాంతంలో ఉన్నాయి. అక్కడికి అడవిలో కొత్తదారి గుండా భక్తులు వెళ్లారు. అందుకే ఏనుగులు దాడి చేశాయి.. గున్న ఏనుగులను పంపాలని చూడటంతో దాడి చేశాయి. కుంకి ఏనుగుల కోసం కర్నాటకకు వెళ్తే అక్కడి వారు రూ.125 కోట్లు తమకు లాభం వచ్చిందని అన్నారు. ఇక్కడి ఎర్రచందనం అక్కడ పట్టుకొని ఆ ఆదాయం పొందారు... ఈ విషయం గత అటవీ మంత్రి ఎలా చూస్తారు ఆయనే అటవీ భూమిని ఆక్రమించారు. గిరిజన ప్రాంతాల్లో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గిరిజన ప్రాంతాల్లో రహదారులు వేశాం... దీంతో ఆయా ప్రాంతాల్లో అంబులెన్స్ కూతలు వినపడ్డాయి. వైసీపీ పాలనలో ఏపీ నలిగిపోతున్న కాలంలో వారి ప్రభుత్వం ఇంకోసారి వస్తే రాష్ట్రం ఏమవుతుంది. గత ప్రభుత్వంలో ఎంత మంది ఇబ్బంది పడ్డారు అంటే 90శాతం మంది చేతులెత్తారు. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వెళ్లాం.

# మండలిలో వైసిపి ,టిడిపిల మధ్య మాటల యుద్ధం

**అమరావతి:** ఏపీ శాసనమండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చలో భాగంగా కూటమి, వైసీపీ ఎమ్మెల్సీల మధ్య రగడ చోటు చేసుకుంది. వాడీ వేడీ చర్చ జరగింది. అధికార పార్టీ తీరును ఎమ్మెల్సీ వదురు కళ్యాణి ఎండగట్టారు. హామీలు ఇచ్చి అమలు చేయలేదని, వలంటీర్లను తొలగించారని, ఇష్టం వచ్చినట్లుగా విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. అలాగే ఉద్యోగాల కల్పన అంశంపై మండలిలో వైసీపీ.. టీడీపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. గవర్నర్ ప్రసంగం అంశంలో తెలుగు.. ఇంగ్లీష్‌లో ప్రచురణల మధ్య తేడా ఉంది అంటూ గందరగోళం నెలకొంది. ప్రజలను ఇబ్బంది పెడుతూ సుపరిపాలన అని చెప్పడం కూటమి ప్రభుత్వానికి ఎంత వరకు సమంజసమని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ కల్యాణి ప్రశ్నించారు. గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని మండిపడ్డారు. నాలుగు లక్షల మంది ఉద్యోగాలు కల్పించామని స్పష్టంగా గవర్నర్ ప్రసంగంలో ఉందని వైసీపీ ఎమ్మెల్సీ అన్నారు.

దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. 'మేము ఉద్యోగాలు ఇచ్చామని ఎక్కడా చెప్పలేదు.. ఉద్యోగ అవకాశాలు కల్పించామనే చెప్పాం.. నియమించామని చెప్పలేదు' అని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు వాస్తవాలు మాట్లాడాలన్నారు. వాకౌట్ చేయొద్దని.. అన్నింటిపైనా చర్చిద్దామని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం కావాలని అంటారు... మళ్ళీ ఇంగ్లీష్‌లో చెప్తే ఇబ్బంది అంటారని మంత్రి అన్నారు. గవర్నర్ ప్రసంగం తెలుగు అనువాదంలో తేడా ఉందని.. తప్పుంటే మార్చుకుంటామని చెప్పండి అని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీ ఎంపీలపై ఆధారపడి ఉందంటూ వైసీపీ ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలను మంత్రి లోకేష్ తప్పుబట్టారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి మద్దతు తెలిపామని స్పష్టం చేశారు. కేంద్రం మెడలు వంచి నిధులు తీసుకొస్తామని ఆనాడు పులివెందుల ఎమ్మెల్యే అన్నారని.. ఏమైందని అని ప్రశ్నించారు. ఐదేళ్లలో రాష్ట్రానికి చేసిందేంటి అని వైసీపీని నిలదీశారు. ఆనాడు రాష్ట్రాన్ని కాపాడాలని ప్రధాని మోదీని చంద్రబాబు, పవన్ కోరారని.. దానిలో భాగంగా ఇప్పుడు రైల్వేజోన్‌ను తీసుకొచ్చామని.. పోలవరం నిధులు, అమరావతికి నిధులు తీసుకొచ్చామని తెలిపారు. విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీఏ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం ఏపీకి చాలా చాలా అవసరమన్నారు. ఎలాంటి కండిషన్లు పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలకు కోసం టీడీపీ, జనసేన చేరామని.. అన్‌కండిషనల్‌గా మద్దతు తెలుపుతామన్నారు. ఐదేళ్లలో వైసీపీ తీసుకురాని నిధులను.. తొమ్మిది నెలలో రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. అలాగే వైసీపీ నేతలకు కూడా మంత్రి స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు.

ఎవరైతే చట్టాలను ఉల్లంఘించి టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడి చేశారో వారిని వదిలే ప్రసక్తే లేదని.. మార్క్ మై వర్డ్స్ అంటూ హెచ్చరించారు. ఏపీ శాసనమండలిలో ఇంగ్లీష్ మీడియంపై రగడ చోటు చేసుకుంది. ఇంగ్లీష్ మీడియం లేకుండా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఎలా వస్తాయని వైసీపీ ఎమ్మెల్సీ మాధవ్ ప్రశ్నించగా.. హోంమంత్రి అనిత ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. వైసీపీ సభ్యులు తెలుగును అవమానిస్తున్నారని మండిపడ్డారు. తెలుగు మీడియంలో చదువుకున్న ఎంతో మంది ఉన్నత స్థానానికి వెళ్లారని.. ఆ విషయం వైసీపీ ఎమ్మెల్సీలకు తెలియదా అంటూ మండిపడ్డారు. వెంటనే వైసీపీ సభ్యులు తమ మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మంత్రులు గొట్టిపాటి, డోలా బాలవీరాంజనీయ స్వామి,తదతరులు కూడా వైసిపి అతస్యాల ప్రచారాన్ని ఖండించారు. అయితే మంత్రులు పదేపదే లేచి అడ్డుకోవడంపై ఛైర్మన్ మోషెన్ రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు



**హైదరాబాద్:** రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి కుట్రలు పన్నుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కానీ వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పిటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయమాటలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుందని.. రోజుకు ఒకరి చొప్పున 450 మంది రైతులు ఆత్మహత్య చేసుకుకున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. భారతదేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వం అని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందని గుర్తు చేశారు. మరి కాలం తెచ్చిన కరువా..? కాంగ్రెస్ తెచ్చిన కరువా..? అర్థం చేసుకోవాలన్నారు. కేసీఆర్ మీద కోపంతోనే మేడిగడ్డ రిపేర్ చేయడం లేదని ఆరోపించారు. శివుడు గంగను కిందకు తీసుకువస్తే.. కేసీఆర్ గంగను పైకి తెచ్చిండని పేర్కొన్నారు. కానీ రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టారు అని కేటీఆర్ తెలిపారు. కాళేశ్వరంలో ఒక బ్యారేజ్‌లో ఒక పర్రె వడితే.. దానికి కాంగ్రెస్ నేతలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా లొల్లి పెట్టిండ్రు. మరి ఇవాళ సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఎవరు మాట్లాడరు. కాంగ్రెస్, బీజేపోడు నోరెత్తడు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోతే మాట్లాడరు. ఖమ్మం వద్ద పెద్దవాగు కొట్టుకుపోతే ఎవరు మాట్లాడరు. రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ ఉంది. కాళేశ్వరంలో ఒక పిల్లర్‌కు పర్రె వడితే.. ఎన్డీఎస్ఏ వాలిపోయింది. మరి ఇవాళ ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి దాదాపు 72 గంటలు అవుతుంది మరి ఎందుకు ఎన్డీఎస్ఏ రాలేదు. ఏ బీజేపోడు మాట్లాడడు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడం లేదు. ఏం ఇబ్బంది వచ్చింది. సుంకిశాల కూలిపోతే గవినోళ్ల శ్రీనివాస్ ఆర్టీఐ కింద రఖాస్తు పెట్టుకుంటే.. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. సమాధానం ఇవ్వమని చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రెండే కాదు.. ఎన్నికల ప్రచారంలో మోదీ వచ్చి.. కాంగ్రెస్ పార్టీ అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతుంది.. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని గర్జించిండు. కానీ ఇంత వరకు చర్య లేదు. రేవంత్ రెడ్డి బామ్మర్ది కంపెనీ శోధా 2 కోట్ల లాభం ఆర్జించింది. అమృత్ స్కీంలో రూ. 1137 కోట్ల కాంటాక్ట్ ఇచ్చిండు బామ్మర్ది కంపెనీకి రేవంత్ రెడ్డి. దీని మీద విచారణ చేయాలని సంబంధిత కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం. ఆరు నెలలు అవుతంది.. ఇప్పటి వరకు స్పందన లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్ అయింది.. ఏం జరిగిందో తెలియదు కానీ ఇప్పటి వరకు ఎవరూ నోరు విప్పడం లేదు. ఇవన్నీ దేనికి సంకేతం.. ఎవరు ఎవర్ని కాపాడుతున్నారు. రేవంత్ రెడ్డి బీజేపీ మీద పల్లెత్తు మాట మాట్లాడం లేదు. కేసీఆర్ మీదనే మాట్లాడుతున్నడు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ పార్టీ ఉంటే.. కాంగ్రెస్, బీజేపీ ఆటలు సాగవని తెలుసు కాబట్టి.. ఆ ఇద్దరు కలిసి కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన. అసెంబ్లీ ఎన్నికల్లో కుమ్మక్కై సక్సెస్ అయ్యారని కేటీఆర్ తెలిపారు.

## మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు



**హైదరాబాద్:** మత రాజకీయాలు తప్ప బీజేపీకీ ఏమీ చేతకాదని మంత్రి సీతక్క అన్నారు. బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు. 'సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి" అంటూ సవాల్ విసిరారు. ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలుపెట్టలేనీ అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శించారు. బండి సంజయ్‌కు చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్తాన్‌తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని..

దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. "భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు.. అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా. మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యా వేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సరకాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్‌కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి" అంటూ పిలుపునిచ్చారు. యువతను మత కొట్లాట వైపు మళ్లించి కేసులు నమోదు చేయించడమే బీజేపీ రాజకీయం చేస్తోందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందే అని అన్నారు. జటిలమైనా ఎన్నో సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. భారతదేశంలో యుద్ధ వాతావరణం సృష్టించే ప్రయత్నం మానుకోవాలని.. ఈ చిల్లర మాటలు మానేయాలని హితవుపలికారు. ఇలాంటి విద్వేషాపూరిత ప్రసంగాలు భారతీయుల ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడ్డ పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని కించపరుస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాలతో మనం పోల్చుకోవాలని మంత్రి సతీక్క వ్యాఖ్యలు చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో డితే రాజీనామా చేస్తారా

**సిద్దిపేట:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే రాజీనామాకు రేవంత్ రెడ్డి సిద్ధమా అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సవాల్ విసిరారు. పనిచేశా.. ఓటు వేయమంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను తన పాలనకు రెఫరెండంగా తీసుకుంటారా అని ప్రశ్నించారు. మంగళవారం రఘునందన్ రావు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికలతో తమ ప్రభుత్వానికి వచ్చేది లేదు.. పోయేది లేదు అంటున్న కాంగ్రెస్ నేతలు ఎందుకు పోటీ చేస్తున్నారని నిలదీశారు. కార్ రేస్ కేసులో నిందితులను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏసీబీ రేవంత్ ప్రభుత్వం కంట్రోల్‌లో పని చేసేదే కదా అరెస్ట్ ఎందుకు చేయించడం లేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఆధారమైనా

చూపించాలని ఛాలెంజ్ చేశారు. పాత సీఎస్ సోమేష్ కుమార్ వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని చెప్పిన వాళ్లు.. ఆయనను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రింగురోడ్డు టోల్ గేట్ కుంభకోణంలో రేవంత్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని రఘునందన్ రావు ప్రశ్నించారు. అంతకుముందు సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలుపును ఎవరూ ఆపలేరని జోస్యం చెప్పారు. ఇద్దరు బీజేపీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. మిగతా పార్లమెంట్‌లలో కంటే మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎక్కువ ఓట్లు సాధిస్తామని అన్నారు. గతంలో గెలిచిన నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ పంచన చేరారు, కానీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని మండిపడ్డారు. ఇతర పార్టీలో నాయకులను కొన్నట్లుగా బీజేపీ పార్టీ నాయకులను కొనలేరని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఉద్ఘాటించారు. బీసీలలో ముస్లింలను రేవంత్ రెడ్డి కలిపారని ఆరోపించారు. నూటికి 55శాతం బీసీలు ఉంటే వారికి ఉన్న వాటా ప్రకారం మంత్రి పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎప్పుడు కూడా బీసీని ఎందుకు సీఎం చేయలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేంద్రమంత్రి పదవుల్లో బీసీలకు మోదీ పెద్దపీట వేశారని చెప్పారు. ఒక్క మైనార్టీకి కూడా కాంగ్రెస్ మంత్రి పదవి ఇవ్వలేదని అన్నారు. తనకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఇద్దరు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని చెప్పారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ముందుగా ధామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు నిర్ణయించాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నిన్నటి సభలో బీజేపీ గెలుస్తుందని చెప్పకనే చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 14నెలల్లోనే ప్రజల విశ్వాసాలను కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. తన కోసం మూడు రోజులు కష్టపడితే తాను ఆరేళ్లు మీ కోసం కష్టపడతా నిరుద్యోగులకు అండగా ఉంటానని మాటిచ్చారు. ఎమ్మెల్సీ జీతం నుంచి వచ్చే డబ్బులను పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి హామీ ఇచ్చారు.

## ఎండాకాలం రాకముందే నీటికష్టాలు

హైదరాబాద్: కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఏ ఒక్కరోజు కూడా నీటి కష్టాల్లేవని.. కానీ ఇవాళ ఎండాకాలం రాకముందే.. నీళ్ల కష్టాలు మొదలయ్యాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే హైదరాబాద్‌లో తాగునీటి కష్టాలు మొలయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. వేసవి రాకముందే బోర్లు ఎండిపోతున్నాయి. ప్రజలు డబ్బులు పెట్టి వాటర్ ట్యాంకర్లు తెప్పించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంతకు ముందెప్పుడూ హైదరాబాద్‌లో ఇలాంటి తాగునీటి సంక్షోభం రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదికే పరిస్థితి విషమించింది. దేశంలోనే భూగర్భ జలాలు భారీగా క్షీణించిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచింది. సామాన్యులు నీటి ట్యాంకర్ల కోసం భారీగా డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని ఊదరగొట్టుకోవడం

సిగ్గుచేటు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించాం. మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరించాం. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడులు దుంకినయి. కాంగ్రెస్ పాలనలో చెరువులు ఎండిపోతున్నాయి. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారంలో మునిగిపోయింది. పాలనపై శ్రద్ధ పెట్టకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యలలో బిజీగా ఉన్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# ఎన్నోఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

**హైదరాబాద్:** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు

జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

# పండుగ రోజే ఫ్లైఓవర్ అందుబాటులోకి...

**హైదరాబాద్:** హైదరాబాద్‌వాసులకు మహా శివరాత్రి కానుక అందించనున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నగరంలో కొన్నేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న అంబర్‌పేట ఫ్లైఓవర్ ఎట్టకేలకు పూర్తయిన నేపథ్యంలో.. బుధవారం నుంచి అందుబాటులోకి రానున్నట్టు కిషన్ రెడ్డి ప్రకటించారు. అంబర్ పేట ఫ్లైఓవర్‌పై రేపటి నుంచి రాకపోకలు ప్రారంభించనున్నట్టు తెలిపారు. మంగళవారం ఉదయం అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను కిషన్ రెడ్డి పరిశీలించారు. గోల్నాక నుంచి అంబర్‌పేట ఇరానీ హోటల్ వరకు ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. చాదర్‌ఘట్ నుంచి వరంగల్ వెళ్లే జాతీయ రహదారికి.. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రోడ్డు విస్తరణ చేశారని.. కానీ అంబర్‌పేట ఛే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటం వల్ల రోడ్డు విస్తరణ కుదరలేదని తెలిపారు. తాను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. శ్మశాన వాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరానని చెప్పుకొచ్చారు. ఈ మార్గంలో విపరీతమైన రద్దీ ఉంటుందని.. స్థానిక ప్రజలు కూడా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారని తెలిపారు. ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వరంగల్, ఖమ్మం ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అడగ్గా.. ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. మరోవైపు.. ఫ్లైఓవర్ కింద రెండు వైపులా స్మశాన వాటికలు ఉండటం వల్ల.. రోడ్డు విస్తరణ ఇబ్బందిగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూసేకరణ పూర్తి చేయాలని కోరారు. అంబర్‌పేట ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి రోడ్డు విస్తరణకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా స్థలం నేషనల్ హైవే అథారిటీకి అప్పగించలేదని గుర్తుచేశారు. దాన్ని త్వరగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కిషన్ రెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అధికారులతో ఇటీవల తాను ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్టు కిషన్ రెడ్డి తెలిపారు. ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు వేయడంతో పాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని అధికారులను సూచించినట్టు తెలిపారు. అయితే.. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారని వెల్లడించారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్‌ను పైనుంచి పంపిస్తూ.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని అధికారులకు సూచించినట్టు వివరించారు. కాబట్టి మిగిలిపోయిన చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటీకి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి ట్రాఫిక్ వదిలి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఈ ఫ్లైఓవర్కు సంబంధించి తాను గతంలో కేసీఆర్‌కు, ఇప్పుడు రేవంత్ రెడ్డికి అనేక ఉత్తరాలు రాసినట్టు తెలిపారు. భూసేకరణను వేగవంతం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశానన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిపోయిన ఆరు చోట్ల భూసేకరణను చేపట్టాలని కోరారు. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేసినట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు శివరాత్రితో కొంత ఉపశమనం కలుగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.

## నమ్మి ఓట్లేస్తే ప్రజలు, రైతులకు రేవంత్‌రెడ్డి చుక్కలు

**వరంగల్:** కాంగ్రెస్ బూటకపు మాటలను నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ప్రజలకు రేవంత్‌రెడ్డి చుక్కలు చూపిస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. ప్రజలు, రైతుల కష్టాలు పట్టించుకునే స్థితిలో అటు బీజేపీగానీ, ఇటు కాంగ్రెస్ గానీ లేదని ఆయన ఆరోపించారు. జిల్లాలోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను దయాకర్‌రావుతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు మిర్చి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. అబద్ధాలు చెప్పి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. బోగస్ మాటలు మాట్లాడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకో, అబద్ధాలు మాట్లాడడం మానుకో అని హెచ్చరించారు. రైతు బంధు ఇవ్వలేదు, రుణమాఫీ పూర్తి చేయకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. యూరియా కోసం రైతులు చెప్పులు లైన్లలో పెట్టుకుంటున్నారని విమర్శించారు. మిర్చి రైతును ఆదుకోవాలి, క్వింటాకు 25 వేల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి నష్టపోయామని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మిర్చి రైతులను ఆదుకోవాలని కోరారు.

వేగుచుక్క

# పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి.

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఫిబ్రవరి 25:**

ఇంటర్మీడియట్, పదవతరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 5 నుండి 25 మార్చి వరకు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 38 కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తామని, 8743 మంది మొదటి సంవత్సరం, 9726 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు రాయవలసి వుంటుందని తెలిపారు. ఇందుకు 38 మంది చీఫ్ సూపరింటెండెంట్, 38 మంది డిపార్టుమెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్, 6 సీటింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



పదవ తరగతి వార్షిక పరీక్షలు జిల్లాలో 64 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందులో 6127 మంది బాలురు, 6452 మంది బాలికలు పాల్గొన నున్నారనీ తెలిపారు. 16 వొకేషనల్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగి దాని తెలిపారు. ఐదుగురు రూట్ అధికారులు, 22 మంది కస్టోడియన్స్, 22 జాయింట్ కస్టోడయన్స్, 11 మంది సి సెంటర్ కస్టోడయాన్స్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్, 12 సీటింగ్ స్క్వాడ్, 698 మంది ఇన్విజిలేటర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు గ్రామీణ, ఇతర ప్రాంతాల నుండి పరీక్షల సమయానికి కేంద్రానికి చేరుకునేందుకు ఆయా సమయానికి బస్సులను ఆయా రూట్లలో నడపాలని తెలిపారు.

పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం లను అవసరమైన మందులతో నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ కార్యక్రమాలు ప్రతీ రోజు నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. జవాబు పత్రాలను బిఎన్ పిఎస్ సిస్టమ్ ప్రకారం పోస్టాఫీసు లలో స్వీకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్
విద్యాధికారి షేక్ సలాం, జిల్లా విద్య శాఖాధికారి రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, ఆర్టీసీ, పోస్టల్, ట్రెజరీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి.

## - రంజాన్ మాసం ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఫిబ్రవరి 25 :**



రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తన ఛాంబర్ లో మంగళవారం జిల్లా అధికారులతో సమావేశమై, రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు. ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ కి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్ కు సూచించారు. ఆయా జలాశయాలు, చెరువులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, ఎన్ని రోజుల వరకు
తాగునీటి సరఫరా కోసం అవి సరిపోతాయి తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాలతో పాటు, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలకు రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ బస్వారెడ్డి, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా మైనారిటీ అధికారిణి కృష్ణవేణి, కార్మికశాఖ అధికారి యోహాన్, ఏ.సీ.పీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నలంద లో ఘనంగా "మాత్ృ, పిత్ృల పాద పూజోత్సవం "







**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, ఫిబ్రవరి 25:**





పట్టణలోని మామిడిపల్లి లో గల నలంద హై స్కూల్ లో మంగళవారం 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులతో మాతృ, పితృ పాద పూజోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ పూజ నిర్వహించి, కార్యక్రమం ప్రార%శీ% భించారు. విద్యార్థుల ఉపన్యాసాలు, నృత్యాలు, చూపారులను ఆకర్శించాయి. మోటివేషన్ స్పీకర్ కోటగిరి గంగప్రసాద్ హైస్కూల్ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తనదైన శైలిలో విద్యార్థులు జీవితంలో ఎదగాలన్న , వారి యొక్క ఎదుగుదలకు తల్లిదండ్రుల సహకారం ఎలా ఉండాలని దానిపైన అవగాహన కల్పించారు. విద్యార్థుల చదువు విషయంలో వారి తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంటదని, వారిని ఎప్పటికప్పుడు గైడ్ చేస్తూ వారి యొక్క ఏకాగ్రతను టీవీ సెల్ ఫోన్ల పైన కాకుండా చదువు పైన ఉండే విధంగా చూడాలన్నది తల్లిదండ్రుల బాధ్యతా అని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో భయం ను తొలిగించి 10 జిపిఎ ఎలా సాధించాలో తెలిపారు. పాఠ్యపుస్తకం ద్వారానే ఎక్కువ మార్కులు పొందవచ్చు అని చాలా ఉదాహరణలు ద్వారా తెలియజేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యమని దాని ద్వారానే అన్ని సాధించవచ్చు అని తెలిపారు. ప్రతి విద్యార్థి పైన శ్రద్ధ ఉంచి ఒక్కొక్కరి గూర్చి వివరించి చెప్పారు. అలాగే మాతృ, పితృ పాద పూజోత్సవం గూర్చి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న తల్లిదండ్రులకు పాద పూజోత్సవం చేసి ఆశీర్వాదం పొందడం 2007 లో ప్రారంభమై%శీ%దాని, భారతదేశం లో మన సంస్కృతిని తెలియజేస్తుందాని అన్నారు. 2007 లో అహ్మదాబాద్ గురుకులంలో సంత్ ఆశరాంజీ వారి సూచన మేరకు 2012 లో చత్తిస్ ఘడ్ లో అధికారికంగా జరపడంతో, 2013 నుంచి అన్ని పాఠశాల, కళాశాలలో ప్రతి సంవత్సరం అన్ని మతాలకు అనుగుణంగా జరుపుకొంటున్నారని వివరించారు. పిల్లలకు కుటుంబం పట్ల గౌరవం విధేయత, వినయం మరియు విలువలు ఈ కార్యక్రమం ద్వారా పెంపొందిం చడం జరుగుతుం దన్నారు. తర్వాత మాతృ పితృ పాదపూజ స్వామి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థుల చేత వారి తల్లిదండ్రులకు పాదపూజోత్సవం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల యొక్క పాదాలను కడిగి ఆ నీళ్లను తల పైన చల్లుకున్నారు. తల్లిదండ్రులు అక్షింతలతో వారి యొక్క పిల్లలను ఆశీర్వదించారు. తల్లిదండ్రులు
మాట్లాడుతూ,
ఇలాంటి ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల ప్రవర్తనలో మార్పు కనిపిస్తుందని, తద్వారా వారి యొక్క చదువులో ముందుకు
వెళ్లడానికి ఇలాంటి ప్రోగ్రామ్ ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యంకు కృతజ్ఞతలు చెప్పారు.

# అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఫిబ్రవరి 25:**



**బీజేపీ శ్రేణులకు నాయకుల దిశనిర్దేశం.**

**పాల్గొన్న ఎమ్మెల్యేలు ధన్ పాల్, రాకేష్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్.**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థుల గెలుపు కోసంసమిష్టిగా పనిచేయాలని బీజేపీ నాయకులు శ్రేణులకు దిశనిర్దేశం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన మంగళవారం ప్రైవేట్ హెూటల్ లో గ్రాడ్యుయేట్ మరియు టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ ఏజెంట్ల వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్ షాప్ కి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ, తపాస్ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమరయ్య ను, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవుతున్నాయని, ఢిల్లీలో మొదలైన భాజపా విజయం, ఈ ఎమ్మెల్సీ ఎన్నికలో విజయంతో రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి పునాది పడబోతుందన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ తన ఓటమిని ముందే అంగీకరించిందని, సిఎం రేవంత్ రెడ్డి మాటల్లో ఓటమి స్పష్టంగా కనబడిందన్నారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వ్యాపార ధోరణి విద్యార్థుల ఫీజుల పట్ల ఆయన వ్యవహరించే తీరు, కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజల్లో ఉన్న అసహనంతో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే ఆ పార్టీ పతనానికి పునాది కాబోతుందన్నారు.

ఈ ఎన్నికలో మనం విజయపథాన్ని అందుకోవాలంటే, ప్రతి కార్యకర్త కర్తవ్యభోదంతో పనిచేయాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నవీన ఆవిష్కరణలకు మూలం "విజ్ఞాన శాస్త్రం"








**సత్యశోధక్ ప్రిన్సిపల్ ఆర్ నర్సయ్య.**

**పాఠశాలలో 'శాస్త్రీయ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన'.**

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, ఫిబ్రవరి 25:**

ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు అనాగరిక సమాజాన్ని చైతన్య పరిచి, నాగరికత వైపు అడుగులు వేయించి, విశ్వంలో నవీన ఆవిష్కరణలకు మూలం విజ్ఞాన శాస్త్రమని సత్యశోధక్ ప్రిన్సిపల్ ఆర్ నర్సయ్య అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం (ఫిబ్రవరి 28) పురస్కరించుకొని సత్యశోధక్ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన 'శాస్త్రీయ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన'ను ప్రిన్సిపల్ ఆర్ నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, విద్యార్థులలో నిగూఢమైన ప్రతిభను వెలికి తీయడానికి, వినూత్న ఆలోచనలను రేకేత్తించడంలో సైన్స్ పాత్ర ప్రధానమైనదని అన్నారు. జీవ పరిణామంలోని పరిణామమనేది సమస్త ప్రపంచ మానవాళి ఎదుగుదలకు నాంది పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ నమూనాలు, వినూత్న పరికరాలు, ప్రత్యేకించి వ్యవసాయ ఆధారిత పనిముట్ల సాధనాలు, జ్ఞాన ముగ్గులు ఎంతగానో ఆకట్టుకునేలా ఉన్నాయని తెలిపారు. భవిష్యత్ తరాల సవాళ్లను ముందుగానే ఊహించి వాటికి దీటైన ప్రత్యామ్నాయాలను ఆవిష్కరించడంలో రేపటి తరం ముందుండాలని పునరుత్పాధక శక్తి వనరుల ప్రాధాన్యతను ప్రపంచానికి తెలియజేయండం అభినవ
శాస్త్రవేత్తల బాధ్యతని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాసం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







# వైభవంగా "వశిష్ట" కళాశాలల వార్షికోత్సవం.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఫిబ్రవరి 25:**




పట్టణంలోని వశిష్ట విద్యాసంస్థల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా లక్ష్మీదేవి గార్డెన్స్ లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇంటర్ కళాశాల జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం హాజరై, మాట్లాడారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని, విద్యార్థులు ఆట, పాటలతో ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో వశిష్టా కళాశాలల డైరెక్టర్లు ఆర్. హరిస్మరణ్ రెడ్డి, ఏ. జనార్దన్ రెడ్డి, కే. అశోక్ రావు, ఏ. పెంటయ్య, బి . బాలాజీ రావు, రాజేశ్వరరావు, శ్రీనివాస్, నాగరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనిల్ రెడ్డి, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






వేగుచుక్క

# 'ఆర్‌సీ16' అప్డేట్..



'గేమ్ ఛేంజర్' తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న సినిమా 'ఆర్‌సీ 16'. 'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై సినిమా నిర్మాణం జరుపుకుంటోంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు. లేటెస్టుగా ఈ మూవీ టైటిల్ ఫస్ట్ లుక్‌కు సంబంధించిన ఓ క్రేజీ రూమర్ వినిపిస్తోంది.

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతానికి 'ఆర్‌సీ 16' అనే వర్కింగ్ టైటిల్ తో పిలవబడుతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్.. గతేడాది చివర్లోనే సెట్స్ మీదకు వెళ్ళింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్ లో కొన్ని కీలకమైన సీన్స్‌ను షూట్ చేసారు. ఇక ఈ మూవీ ఫస్ట్ లుక్ కోసం మెగా ఫ్యాన్స్ ఆతృతగా వేచి చూస్తున్నారు. సోషల్ మీడియాలో వినిపిస్తున్న టాక్ ప్రకారం, ఆల్రెడీ టైటిల్ అండ్ ఫస్ట్ లుక్ రిలీజ్ డేట్ లాక్ అయిందని తెలుస్తోంది.

రామ్ చరణ్ మార్చి 27న తన పుట్టినరోజును జరుపుకోనున్నారు. బర్త్ డే స్పెషల్‌గా 'ఆర్‌సీ 16' సినిమా టైటిల్ టీజర్ తో పాటుగా చెర్రీ ఫస్ట్ లుక్‌ని కూడా విడుదల చేసే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది. అలానే నెక్స్ట్ షెడ్యూల్ షూటింగ్ మార్చి మొదటి వారంలో జరగనుందని అంటున్నారు. మూడు వారాల పాటు నాన్ స్టాప్‌గా షూట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. అంతేకాదు న్యూఢిల్లీలో ఓ షెడ్యూల్ చేయాలని భావిస్తున్నట్లుగా ఫ్యాన్స్ సర్కిల్స్ లో ప్రచారం జరుగుతోంది.

ఉత్తరాంధ్ర బ్యాక్ డ్రాప్ లో రూరల్ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాగా 'ఆర్‌సీ 16' రూపొందుతోంది. హైదరాబాద్ షెడ్యూల్‌లో పవర్ క్రికెట్‌కు సంబంధించిన కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించారని సమాచారం. అలానే హీరో రామ్ చరణ్, 'మీర్జాపూర్' ఫేమ్ దివ్యేందు శర్మల మీద సీన్స్ షూట్ చేసారు. రాబోయే షెడ్యూల్‌లో రెజ్లింగ్‌కు సంబంధించిన సీన్స్ ను షూట్ చేయడానికి దర్శకుడు బుచ్చిబాబు ప్లాన్ చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. శాండల్‌వుడ్ స్టార్ శివ రాజ్ కుమార్ కూడా సెట్స్ లో జాయిన్ అవుతారని టాక్.

'గేమ్ ఛేంజర్' వంటి భారీ డిజాస్టర్ తర్వాత రామ్ చరణ్ నటిస్తున్న సినిమా కావడంతో, 'ఆర్‌సీ 16' తప్పకుండా బ్లాక్ బస్టర్ హిట్టవ్వాలని మెగా అభిమానులు కోరుకుంటున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో చెర్రీ గతంలో నటించిన 'రంగస్థలం' సినిమాని మించి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇందులో చరణ్ లుక్ చాలా కొత్తగా ఉంటుందని, ఉత్తరాంధ్ర స్లాంగ్ లో ఆయన చెప్పే డైలాగ్స్ అలరిస్తాయని అంటున్నారు. ఈ సినిమాలో ఓ పవర్ ఫుల్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ హైలైట్ గా నిలుస్తుందని చెప్పుకుంటున్నారు.

# దుబాయ్‌లో మెగా అక్కినేని నందమూరి ఘట్టమనేని ఫ్యామిలీలు..



టాలీవుడ్ సెలబ్రిటీలంతా ఒక్కొక్కరుగా దుబాయ్ లో వాలిపోతున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలోకి పెద్ద సినీ కుటుంబాలైన మెగా, అక్కినేని, నందమూరి, ఘట్టమనేని ఫ్యామిలీ మెంబర్స్ అంతా ప్రస్తుతం దుబాయ్ లో ఉన్నారు. అక్కడ జరుగుతున్న ఓ ప్రైవేట్ వెడ్డింగ్ లో సందడి చేస్తున్నారు. చిరంజీవి, నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోల కుటుంబాలతో పాటుగా మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ కూడా వారితో పాటుగా పెళ్లి వేడుకలో పాల్గొన్నారు. ముందుగా మెగా కపుల్ రామ్ చరణ్, ఉపాసన దుబాయ్ కి వెళ్లగా.. ఇటీవల మెగాస్టార్ చిరంజీవి – సురేఖ దంపతులు తమ పెళ్లి రోజున పయనమై వెళ్లారు. వీరితో పాటుగా కింగ్ అక్కినేని నాగార్జున – అమల దంపతులు.. సూపర్ స్టార్ మహేష్ బాబు సతీమణి నమ్రత కూడా ఉన్నారు. ఇదే క్రమంలో ఎన్టీఆర్ తన సతీమణి లక్ష్మీ ప్రణతితో కలిసి వెళ్లారు. వీరంతా దుబాయ్ వేదికగా జరుగుతున్న సన్నిహితుల వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో భాగం పంచుకున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను తాజాగా నమ్రత ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది.

"కీర్తి, నితేష్ కలిసి తమ అందమైన ప్రయాణాన్ని ప్రారంభించిన సందర్భంగా సెలబ్రేట్ చేసుకుంటున్నాం. జీవితాంతం వాళ్లిద్దరూ ప్రేమగా ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని నమ్రత పోస్ట్ పెట్టింది. ఈ సందర్భంగా కొన్ని ఫోటోలు, వీడియోలను కూడా షేర్ చేసింది. ఈ ఫోటోలలో ఎన్టీఆర్, లక్ష్మీ ప్రణతీ, ఉపాసన, అమల తదితరులు ఉన్నారు. వీడియోలో అనిరుధ్ 'గ్యాంగ్ లీడర్' సినిమా పాట పాడి ఉత్సాహ పరిచారు. సితార ఘట్టమనేని, డైరెక్టర్ సుకుమార్ కూతురు సుకృతి కలిసి అనిరుధ్ తో సెల్ఫీలు కూడా తీసుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. టాలీవుడ్ స్టార్ హీరోల కుటుంబ సభ్యులందరినీ ఒకే ఫ్రేమ్‌లో చూసి అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అసలు వీరంతా ఎవరి పెళ్ళి కోసం దుబాయ్ కి వెళ్లారంటూ ఆరాలు తీస్తున్నారు. సోషల్ మీడియాలో వినిపిస్తున్న టాక్ ప్రకారం ప్రముఖ నిర్మాత, ఏఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ మహేష్ రెడ్డి కొడుకు వివాహం కోసమే మన హీరోలు తమ ఫ్యామిలీస్ తో కలిసి వెళ్లినట్లుగా తెలుస్తోంది. మహేష్ రెడ్డి గతంలో నాగార్జునతో 'షిర్డీ సాయి', 'ఓం నమో వెంకటేశాయ' వంటి సినిమాలను నిర్మించాడు. నాగ్ తో పాటుగా తెలుగు ఇండస్ట్రీలోని స్టార్స్ అందరితోనూ ఆయనకు మంచి సాన్నిహిత్యం ఉంది. అందుకే అందరూ దుబాయ్ లో గ్రాండ్ గా జరుగుతున్న ఆయన కుమారుడి పెళ్లి వెళ్లినట్లుగా తెలుస్తోంది. అంతేకాదు వీరంతా దుబాయ్ వేదికగా జరగనున్న ఇండియా, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ చూసే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.

# రౌడీ బేబీకి స్టెప్పులేసిన ధనుష్, ప్రభు దేవా..

ధనుష్, ప్రభు దేవా కాంబోలో వచ్చిన రౌడీ బేబీకి ఎంత ఫాలోయింగ్ ఉందో అందరికీ తెలిసిందే. ధనుష్, సాయి పల్లవి డ్యాన్సులకు యూట్యూబ్ షేక్ అయింది. ప్రభు దేవా సింపుల్ కొరియోగ్రఫీ అదిరిపోయింది. ఇప్పటికీ ఈ పాటకు బిలియన్ల వ్యూస్ వస్తుంటుంది. వరల్డ్ వైడ్‌గా రౌడీ బేబీ వ్యూస్ విషయంలో రికార్డులు క్రియేట్ చేసింది. అలా పాటకు తాజా కాన్సర్ట్‌లో ప్రభు దేవా, ధనుష్ కలిసి స్టెప్పులు వేశారు.

రౌడీ బేబీ పాటకు ఉండే క్రేజ్, ఫాలోయింగ్ అందరికీ తెలిసిందే. యూట్యూబ్‌లో ఈ పాట ఇంకా ఎక్కడో చోట మార్మోగిపోతూనే ఉంది. ఇప్పటికే బిలియన్ల వ్యూస్‌ను కొల్లగొట్టేసింది. వరల్డ్ టాప్ ప్లే లిస్టులో మన రౌడీ బేబీ పాట ఉంటుంది. అలాంటి పాటకు ప్రభు దేవా ఇచ్చి కొరియోగ్రఫీ ఎవర్ గ్రీన్‌గా నిలిచిపోయింది. ధనుష్, సాయి పల్లవి గ్రేస్ ఫుల్ స్టెప్పులకు ఆడియెన్స్ ఫిదా అయ్యారు. మారి 2 మూవీ ఫ్లాప్ అయినా కూడా ఈ పాటతో సినిమా స్థాయి పెరిగిపోయింది. సాయి పల్లవి డ్యాన్స్‌కి ఉండే పవర్ ఏంటో ఈ పాట చూపిస్తుంది.

తాజాగా ప్రభుదేవా కాన్సర్ట్ చెన్నైలో గ్రాండ్‌గా జరిగింది. ఈ ఈవెంట్‌లో ఎస్ జే సూర్య చిందులు వేశాడు. ధనుష్ స్టేజ్ మీదే స్టెప్పులు వేశాడు. ప్రభు దేవాతో కలిసి ధనుష్ స్టేజ్ మీద రౌడీ బేబీ అంటూ స్టెప్పులు వేశాడు. ప్రస్తుతం ఈ పాట మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. ప్రభు దేవా, జానీ మాస్టర్ కలిసి ఈ పాటకు కంపోజ్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఎక్కువ క్రెడిట్స్ మాత్రం ప్రభు దేవా మాస్టర్‌కే వెళ్లింది.

సాయి పల్లవి కోసమే చాలా మంది ఈ పాటను చూస్తారు. కానీ ఈ పాట సక్సెస్ క్రెడిట్స్ ధనుష్ ఖాతాలోకి వెళ్లిపోయింది. అలా రౌడీ బేబీ పాట మాత్రం యూట్యూబ్ నుంచి అందరి గుండెల్లోకి వెళ్లిపోయింది. ప్రస్తుతం ధనుష్ దర్శకుడిగా సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడు. జాబిలమ్మ నీకు అంత కోపమా అనే సినిమాతో థియేటర్లో సందడి చేస్తున్నాడు. తన మేనల్లుడు పవిష్‌ను హీరోగా పరిచయం చేస్తూ తీసిన మూవీకి మంచి ప్రశంసలు వచ్చాయి. పవిష్ యాక్టింగ్ యావరేజ్‌గా ఉన్నా ధనుష్ ఈ మూవీని నిలబెట్టాడు. తన మేకింగ్, టేకింగ్ ఈ ట్రెండీ, జెన్ జీ జనరేషన్‌ను ఆకట్టుకునేలా ఉన్నాయి.





# తలకి గాయం తగిలిందా?



సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు ప్రధాన పాత్రల్లో త్రినాథ రావు నక్కిన తీసిన చిత్రం మజాకా. ప్రసన్న అందించిన కథతో అనిల్ సుంకర నమ్మకంగా సినిమాను నిర్మించాడు. ఈ మూవీ ఫిబ్రవరి 16న రాబోతోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్షు కనిపించింది. అన్షు తలకు బ్యాండేజ్ కూడా కనిపించింది. దీంతో అసలు ఏమై ఉంటుందా? అని అంతా ఆరాలు తీస్తున్నారు.

ఇక అన్షు తలకి గాయం ఎలా అయింది? కింద పడిపోయిందా? సెట్‌లో ఏమైనా గాయమైందా? అంటూ ఇలా చర్చించుకుంటున్నారు. అయితే మజాకా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో అన్షు మాట్లాడుతూ.. తనకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్ చెప్పింది. తనను నమ్మి మంచి కారెక్టర్ ఇచ్చిన దర్శకుడు త్రినాథరావు నక్కినకు థాంక్స్ చెప్పింది. ఆయనతో పని చేయడం ఆనందంగా ఉందని చెప్పింది. సందీప్ కిషన్ సెట్‌లో ఎంతో ఫన్నీగా ఉంటాడని, రీతూ వర్మ అద్భుతమైన కో యాక్టర్ అని మెచ్చుకుంది. రావు రమేష్ గారితో పని చేయడం ఆనందంగా ఉందని, ఆయన ఎన్ సైక్లోపీడియా.. ఆయన దగ్గర్నుంచి ఎంతో నేర్చుకున్నాను అంటూ అన్షు చెప్పుకొచ్చింది. ఈ సినిమా టీంతో పని చేస్తుంటే నా ఫ్యామిలీతో పని చేసినట్టే అనిపించింది అంటూ అన్షు తెలిపింది.

మజాకా ట్రైలర్ చూస్తుంటే అందులో కావాల్సినంత ఫన్ ఉందని అర్థం అవుతోంది. అయితే బయటకు కనిపించని ఏదో ఒక కొత్త పాయింట్ లోపల ఉందని అర్థం అవుతోంది. అసలు పాయింట్‌ను రివీల్ చేయకుండా ట్రైలర్‌ను బాగానే కట్ చేశారనిపిస్తోంది. ఈ తండ్రీ కొడుకులు చేసిన పనులు ఏంటి? మధ్యలో హీరోయిన్ల పాత్రలు ఏంటి? చివరకు ఏం జరిగింది అనేది తెలియాలంటే శివ రాత్రి వరకు వెయిట్ చేయాల్సిందే. ఈ మూవీని ఫిబ్రవరి 26న గ్రాండ్‌గా విడుదల చేయబోతోన్నారు. ఈ మూవీపై ఇప్పటికే పాజిటివ్ బజ్ అయితే ఏర్పడింది.

# తెలుగులో నేనే టాప్..



'అల్లూరి' సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లో అడుగుపెట్టింది అందాల భామ కయాదు లోహర్. అయితే ఈ చిత్రం ఆశించిన విజయం అందుకోకపోవడంతో, ఆమెకు గుర్తింపు రాలేదు. ఎవరూ ఆమె నటన గురించి పెద్దగా మాట్లాడుకోలేదు. కానీ ఈ బ్యూటీ మాత్రం తెలుగులో టాప్ హీరోయిన్ గా మారాలని ఆశ పడుతోంది. 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా కయాదు మీమ్ క్రియేషన్ రివీల్ అయింది.

'లవ్ టుడే' ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'డ్రాగన్'. 'ఓరి దేవుడా' ఫేమ్ అశ్వత్ మారిముత్తు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇందులో అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. తెలుగు ప్రమోషన్స్ లో భాగంగా రీసెంట్ గా దర్శకుడు హీరో హీరోయిన్లు ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కయాదుకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం బయటకు వచ్చింది.


ఇటీవల 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' టీంతో యాంకర్ మంజూష ఓ ఇంటర్వ్యూ చేసింది. ప్రదీప్ రంగనాథన్, కయాదు లోహర్, అశ్వత్ మారిముత్తు ఈ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. సినిమా సంగతులను పంచుకున్నారు. ఈ సందర్భంగా 'లవ్ టుడే' మూవీలోని సీన్ ని రీక్రియేట్ చేద్దామని మంజూష చెప్పగా.. ప్రదీప్, కయాదు ఒకరి ఫోన్లను ఒకరు మార్చుకున్నారు. అయితే కయాదు మొబైల్ లో మీమ్ క్రియేషన్ అనే డిఫరెంట్ యాప్ ఉందనే విషయాన్ని ప్రదీప్ బయటపెట్టాడు. అంతేకాదు ఆమె తనపై తానే మీమ్స్ క్రియేట్ చేసుకున్నట్లు చెప్పాడు.

ప్లీజ్ ఆ యాప్ లోకి వెళ్ళొద్దని కయాదు రిక్వెస్ట్ చేసినా.. ప్రదీప్ వినకుండా ఓపెన్ చేసాడు. అందులో 'తెలుగు సినిమాలో నెక్స్ట్ టాప్ హీరోయిన్' అంటూ కయాదు లోహర్ తన ఫోటో మీద తనే మీమ్ క్రియేట్ చేసుకున్నట్లుగా ప్రదీప్ వెల్లడించారు. దీంతో అమ్మడు సిగ్గు పడుతూ తన చేతితో మొహాన్ని దాచుకుంది. పక్కనే ఉన్న దర్శక హీరోలు వెక్కిరించగా.. "పీఆర్ అంటే అదే కదా.. ఎవరూ మన మీద మీమ్స్ చేయకపోతే, మనకి మనమే చేసుకోవాలి. అంతే" అంటూ కయాదు తన మీమ్స్ ను సమర్థించుకుంది. ఇక ప్రదీప్ వాట్సాప్ చాట్ ను ఓపెన్ చేసిన ఈ బ్యూటీ.. అతడు పలువురు హీరోయిన్లకు మీమ్స్ షేర్ చేశాడనే విషయాన్ని రివీల్ చేసింది. 'ముగిల్పేట' అనే కన్నడ సినిమాతో సినీ ఇండస్ట్రీకి పరిచయమైన కయాదు లోహర్.. శ్రీవిష్ణు హీరోగా నటించిన 'అల్లూరి' చిత్రంతో టాలీవుడ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఫ్లాప్ అవ్వడంతో ఆమె గురించి ఎవరూ పెద్దగా మాట్లాడుకోలేదు. ఇప్పుడు లేటెస్టుగా 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మూవీతో ప్రేక్షకులను అలరించడానికి వచ్చింది. ఫిబ్రవరి 21న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా యూత్ ఆడియన్స్ కి బాగా కనెక్ట్ అయింది. కోలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర ఈ చిత్రం భారీ వసూళ్లను రాబడుతోంది. ప్రస్తుతం 'ఇదయం మురళి' అనే తమిళ చిత్రంలో నటిస్తోన్న లోహర్ కు రాబోయే రోజుల్లో తెలుగులో ఆఫర్స్ వస్తాయేమో చూడాలి.

# ఎంతో సంతోషంగా అనిపించింది..

అశ్వత్ మారిముత్తు ప్రస్తుతం డ్రాగన్ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడు. డ్రాగన్ మూవీతో కోలీవుడ్, టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మరో హిట్టుని తన ఖాతాలో వేసుకున్నట్టు అయింది. యూత్ ఫుల్ లవ్ కామెడీ ఎంటర్టైనర్‌ను అందరికీ అందించాడు. ప్రదీప్ రంగనాథన్, అశ్వత్ కాంబోలో వచ్చిన ఈ మూవీ ఇప్పుడు వీకెండ్‌కు బెస్ట్ ఆప్షన్‌గా నిలిచింది. అయితే ఈ మూవీలోని ఓ సీన్ మీద దర్శకుడు కామెంట్ చేశాడు. డ్రాగన్ మూవీతో అశ్వత్ మారిముత్తు, ప్రదీప్ రంగనాథన్ హిట్టు కొట్టేశారు. లవ్ టుడే తరువాత ప్రదీప్ రంగనాథన్ క్రేజ్ తెలుగులోనూ పెరిగిపోయింది. ఇక ఈ క్రేజ్ ఇప్పుడు డ్రాగన్‌తో మరింతగా పెరిగిపోయింది. అశ్వత్ మారిముత్తు సైతం ఓరి దేవుడా అంటూ అందరినీ మెప్పించాడు. ఇప్పుడు డ్రాగన్ అంటూ మరోసారి అందరినీ పలకరించారు. ఈ మూవీకి దాదాపు పాజిటివ్ టాక్ వచ్చింది. ఇక కొన్ని చోట్ల ఈ మూవీపై మిక్స్‌డ్ టాక్ కూడా వచ్చింది.

ప్రస్తుతం ఈ మూవీలోని ఓ



సీన్ మీద చర్చ జరుగుతోంది. హీరోని హీరోయిన్ టెస్ట్ చేస్తున్న టైంలో కొన్ని విషయాలపై ప్రశ్నలు వేస్తుంది. నిజాయితీ ఉన్నావాడా? కాదా? ఎలాంటి వాడు.. బాధ్యతగా ఉంటాడ? విధేయత కలవాడా? అంటూ ఇలా అన్నీ రకాలుగా టెస్ట్ చేస్తుంది. ఈ క్రమంలో పబ్బులో సీఎస్‌కే, ఆర్సీబీ టాపిక్ వస్తుంది. నువ్వు ఎవరి ఫ్యాన్ అని అంటే ఆర్సీబీ ఫ్యాన్ అని హీరో ఉంటాడు. ఎలారా? అని హీరోయిన్ అంటే.. ఓడిపోతూనే ఉంది కదా.. అని టీంను మార్చుకోలేనుగా.. ఇష్టమంటే.. ఇష్టం.. అంతే అని అంటాడు. అక్కడే విధేయత అని టిక్ మార్క్ వేస్తుంది. ఇప్పుడు ఈ సీన్ మీద చర్చలు జరుగుతున్నాయి. ఆర్సీబీ ఫ్యాన్స్ అంతా కూడా ఈ సీన్‌కు కనెక్ట్ అయిపోయారు. ఈ సీన్ మీద అశ్వత్ స్పందించాడు. ఈ సీన్ రాసినప్పుడు.. ఎంతో సంతృప్తిగా, సంతోషంగా అనిపించిందట. ఈ మేరకు డైరెక్టర్ వేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. ఈ సాలా కప్ నమ్దే అంటూ అశ్వత్ ట్వీట్ వేశాడు. ప్రస్తుతం డ్రాగన్ మూవీకి మంచి వసూళ్లు వస్తున్నాయి. వీకెండ్ లోపు ఈ మూవీ యాభై కోట్ల గ్రాస్‌కు చేరుకుంటుందని అంతా అనుకుంటున్నారు. టీం కూడా మరింతగా ప్రమోట్ చేసేందుకు రెడీ అయింది. మళ్లీ చెన్నై, హైద్రాబాద్ అంటూ చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చేలా ఉన్నారు. మళ్లీ ప్రదీప్, అశ్వత్ కాంబోలో ఇంకో మూవీ ఉంటుందని ఇటీవలె ప్రకటించిన సంగతి తెలిసిందే.

